
# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక


## ఇస్రో... సముద్రయాన్..!

నెల్లూరు- ప్రభాత సూర్యుడు



చంద్రయాన్-3 ప్రాజెక్టు విజయవంతం కావడంతో ప్రపంచదేశాలన్ని భారత్‌ను ప్రశంసించిన సంగతి తెలిసిందే. ఇటీవల సూర్యుని రహస్యాలు తెలుసుకునేందుకు ఆదిత్య ఎల్1 ను కూడా విజయంతంగా ప్రయోగించింది. అయితే ఇప్పుడు భారత్ మరో సరికొత్త ప్రాజెక్టుకు సిద్ధమవుతోంది. అదే సముద్రయాన్. ఈ నేపథ్యంలోనే ప్రాజెక్టులో కీలకమనటుంటి జలంతర్గామి మత్స్య-6000 తుది మెరుగులు దిద్దుకుంటోంది. ఇందుకు సంబంధించిన ఆ సబ్

మిగతా 2లో...


RANGAREDDY, EDITION : 01, VOLUME :126 EDITOR:CHERUKU UPENDAR, DATE : WEDNESDAY 13 SEPTEMBER 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 126 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : బుధవారం 13 సెప్టెంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-


### ఏప్రిల్, మే నెలలోనే

## తెలంగాణ ఎన్నికలు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు డిసెంబర్ లో జరగడం అనుమానమేనని మంత్రి కేటీఆర్ మీడియా ప్రతినిధుల చిట్ చాట్ లో వ్యాఖ్యానించారు. వచ్చే నెల పదో తేదీ లోపు ఎన్నికల నోటిఫికేషన్ వస్తే డిసెంబర్ లో జరుగుతాయని లేకపోతే పార్లమెంట్ తో పాటు మార్చి, ఏప్రిల్ లో జరుగుతాయన్నారు. ఏదైనా పార్లమెంట్ సమావేశాల్లో స్పష్టత వస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్నికలకు భయపడుతున్నారని కేటీఆర్ అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రభావం పార్లమెంట్ ఎన్నికలపై ఉంటుందనుకుంటున్నారని అందుకే జమిలీ ఎన్నికల పేరుతో ఆలస్యం చేయాలనుకుంటున్నారని కేటీర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.
ఇటీవలి కాలంలో జమిలీ

మిగతా 2లో...

## కారు స్పీడ్‌కు బ్రేక్

### సన్నగిల్లుతున్న కేసీఆర్ ఆశలు

### ఆందోళనలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు

### బీఆర్ఎస్‌కు తగ్గుతున్న ప్రజల ఆదరణ




రంగారెడ్డి- ప్రభాత సూర్యుడు

మూడోసారి అధికారం చేపట్టి హ్యాట్రిక్ కొట్టాలన్న కేసీఆర్ ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఎన్నికలకు నాలుగు నెలల ముందే అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించడంతో రోజురోజుకు కారు స్పీడ్ కు బ్రేకులు పడుతున్నాయి. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కెసిఆర్ అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అవి నిజమైన అర్హులకు అందక పోవడంతో అటు ప్రజల్లో, తమ నియోజకవర్గాలలో అభ్యర్థులను మార్చకపోవడంతో ఇటు ద్వితీయ శ్రేణి క్యాడర్లో అసంతృప్తి రోజురోజుకు పెరిగిపోతుంది. కొన్ని నియోజకవర్గాలలో అభ్యర్థులను మార్చాలని కొందరు నాయకులు పట్టబడుతున్నారు. అభ్యర్థులను మార్చకపోతే ఎన్నికల్లో సహకరించబోమని తేల్చి చెప్పిస్తున్నారు.
దీంతో తమ గెలుపు ప్రశ్నార్థకంగా మారిపోతుందని ఆ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు

మిగతా 2లో...

### దేశంలో మరోసారి కలకలం రేపుతోన్న

## నిఫా వైరస్



కోయంబత్తూర్ - ప్రభాత సూర్యుడు

ప్రమాదకరమైన నిఫా వైరస్ దేశంలో మరోసారి కలకలం రేపుతోంది. కేరళ రాష్ట్రం కోజికోడ్‌లో జ్వరం కారణంగా రెండు అసహజ మరణాలు సంభవించాయి. దీంతో కేరళ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఈ మరణాలకు నిఫా వైరస్ ఇన్ఫెక్షన్ కారణమని ఆరోగ్య శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కోజికోడ్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఈ ఇద్దరూ మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ముగ్గురు చిన్నారులతో సహా మొత్తం నలుగురు రోగులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారు తెలిపారు. చనిపోయిన వారిలో ఒకరి బంధువు 22 ఏళ్ల వ్యక్తి ప్రస్తుతం ఆసుపత్రిలోని ఇంటెన్సివ్

మిగతా 2లో...

## కమలం బరిలో జీవిత జమున విజయలక్ష్మీ జయసుధ

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలైంది. అన్ని పార్టీలూ అధికారం కోసం వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. అందులో బీజేపీ అయితే.. ఈసారి ఎలాగైనా తెలంగాణలో కాషాయ జెండా ఎగరెయ్యాలని ఉవ్విళ్లూరుతోంది. అందుకు తగ్గట్టుగానే కసరత్తు మొదలుపెట్టింది. ఢిల్లీ నాయకత్వం తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇదిలా ఉంటే.. ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ మొదలైంది. అందులో భాగంగా ఆశావాహుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా..



ఏకంగా 6 వేలకు పైగా అప్లికేషన్లు వచ్చాయంటే.. బీజేపీకి క్రేజ్ మామూలుగా పెరిగిపోలేదు మరి. అయితే.. ఈ దరఖాస్తులు చేసుకున్నవాళ్లలో కీలక వ్యక్తులు అందులోనూ వీర మహిళలు ఉండటం.. వాళ్లు ఏ చోట నుంచి బరిలో దిగుతున్నారనేది చర్చనీయాంశంగా మారింది. ఈటల రాజేందర్ భార్య జమున, బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి లాంటి రాజకీయ నేతల కుటుంబ సభ్యులతో పాటు సినిమా గ్లామర్ ఉన్న
జీవితా రాజశేఖర్ కూడా బరిలో దిగేందుకు సిద్ధమయ్యారు.

మిగతా 2లో...

## కాంగ్రెస్‌లో సీనియర్ల సీట్లకే ఎసరు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

కాంగ్రెస్? పార్టీలో నేతల మధ్య టికెట్లు, వర్గ పోరు మళ్లీ తీవ్రమైంది. లీడర్లు బహిరంగంగానే బాహాబాహీకి దిగుతున్నారు.. కలబడుతున్నారు. గాంధీభవన్?కు వచ్చి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకుంటున్నారు. గోడలపై పోస్టర్లూ వేసుకుంటున్నారు. దాదాపు 20 నియోజకవర్గాల్లో గ్రూపు లొల్లులు ఎక్కువయ్యాయి. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రూపు పంచాయితీలు ఇట్లనే కొనసాగితే.. టికెట్?ఇచ్చిన అభ్యర్థులకు ఎదుటివర్గం సహకరిస్తుందా? అని పార్టీ పెద్దల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. లొల్లి పెట్టుకుంటున్న నేతలకు గాంధీభవన్? నుంచి వార్నింగ్?లు వెళ్తున్నా.. నివురుగప్పిన నిప్పులా రాజుకుంటూనే ఉన్నది. కొందరు లీడర్లు తమ తీరును మార్చుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు పార్టీలోని పెద్ద నేతల మధ్యనే సఖ్యత లేకపోవడం కేడర్?ను ఇంకింత కలవరపాటుకు గురిచేస్తున్నది. మాజీ మంత్రి చిన్నారెడ్డిపై ఇటీవల వనపర్తి కాంగ్రెస్? నేతలు గాంధీభవన్?లో ఏఐసీసీ కార్యదర్శులకే నేరుగా ఫిర్యాదు చేయడం కలకలం రేపింది. ఆయనకు వన పర్తి టికెట్? ఇవ్వొద్దని, ఇస్తే సహకరించేది లేదని తేల్చి చెప్పారు. మేఘారెడ్డి లేదా శివసేనారెడ్డికి టికెట్? ఇవ్వాలన్న డిమాండ్? ఊపందుకుంది. నాగర్? కర్నూల్? నుం చి సీనియర్? నేత నాగం జనార్దన్?రెడ్డి టికెట్? ఆశిస్తున్నా రు. బీఆర్?ఎస్? ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్?రెడ్డి కుమారుడు రాజేశ్?రెడ్డి కూడా ఇక్కడి నుంచి దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే ఆ టికెట్? తనకే ఇవ్వాలంటూ నాగం డిమాండ్? చేస్తున్నారు. ఆయనకు, గాంధీభవన్?కు కాస్తంత దూరం పెరిగిందన్న చర్చ జరుగుతున్నది. కొల్లాపూర్? టికెట్? కోసం జూపల్లి కృష్ణా రావు, చింతపల్లి జగదీశ్వర్? రావు పోటీ పడుతున్నారు. టికెట్? తనదంటే తనదేనంటూ పోటాపోటీగా ప్రకటనలు చేస్తున్నారు. పోటాపోటీగా నియోజకవర్గాల్లో తిరుగుతూ ప్రచారాలు కూడా చేసుకుంటున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్? జిల్లాలోని దాదాపు మూడు నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్? లీడర్ల నడుమ పంచాయితీలు నడుస్తున్నాయి. ఖానాపూర్ ?బీఆర్?ఎస్? ఎమ్మెల్యే రేఖా నాయక్?.. బీఆర్?ఎస్? టికెట్? రాకపోవడంతో కాంగ్రెస్? తరఫున టికెట్? కోసం అప్లై చేసుకున్నారు. ఆమెకు టికెట్? ఇస్తే సహకరించేది లేదని మరో ఆస్పిరెంట్? చారులత రాథోడ్? తేల్చి చెప్తున్నారు. మరో పోటీదారు వెడ్మ బొజ్జు టికెట్? ఆశిస్తున్నారు. ఆసిఫాబాద్?లో శ్యామ్? నాయక్?, సరస్వతి మధ్య పోటీ ఉంది. ఇక, బీజేపీ నుంచి కాంగ్రెస్?లో చేరిన కంది శ్రీనివాస్? రెడ్డి.. ఇటీవల బీసీ మీటింగ్?కు వెళ్తే, ఆదిలాబాద్? డీసీసీ ప్రెసెడెంట్? సాజిద్?ఖాన్? వర్గం నేతలు కంది వర్గం నేతలను అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. అది చైర్లు విసురుకునేదాకా వెళ్లింది. వాళ్లిద్దరితో పాటు ఆదిలాబాద్? నుంచి మరో కాంగ్రెస్? సీనియర్? నేత గండ్రత్? సుజాత కూడా ఇప్పటికే పోటీకి సై అంటున్నారు. ఎవరికి టికెట్? ఇచ్చినా అవతలి వర్గం వారు సహకరిస్తారా అనేది డౌటే. ఉమ్మడి వరంగల్? జిల్లాలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. పలు నియోజకవర్గాల్లోని నేతలు ఒకరిపై ఒకరు తీవ్రంగానే విమర్శలు గుప్పించుకుంటున్నారు. జనగామ నియోజకవర్గం నుంచి పీసీసీ మాజీ చీఫ్? పొన్నాల లక్ష్మయ్య, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్?రెడ్డి మధ్య చిచ్చు రగిలింది. ఇటీవల అప్లికేషన్? ఇచ్చేందుకు వచ్చిన పొన్నాల వర్గీయులు.. అడ్డంగా నరికేస్తామంటూ ఎదుటి వర్గం టార్గెట్?గా

మిగతా 3లో...

## 15న బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు




భారత్ రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ సమావేశం ఈ నెల 15 న ప్రగతి భవన్‌లో నిర్వహించనున్నారు . సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో.. పార్లమెంట్ ప్రత్యేక సెషన్స్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరపనున్నారు గులాబీ నేతలు. పార్టీకి చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులందరూ ఈ సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఈ నెల 18 నుంచి 22వ తేదీ వరకు 5 రోజుల పాటు నిర్వహించనున్నారు. వర్షాకాల సమావేశాలు ముగిసిన అనంతరం నవంబర్ మూడో వారం ముగిసిన తర్వాత శీతాకాల సమావేశాలు నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఈ వర్షకాల సమావేశాలు ఆగస్టు 11న ముగిసాయి. అయితే ఇవి ముగిసిన 40 రోజుల్లోపే ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడం రాజకీయంగా చర్చనీయం అవుతోంది. అసలు ఈ సమావేశాలను ఎందుకు ముందుగానే జరుపుతున్నారనే విషయంపై కేంద్ర ప్రభుత్వం ఇంకా స్పందించలేదు. దీంతో వివిధ వర్గాలు భిన్న అంచనాలు వేస్తున్నాయి. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించి ఎన్నికలు నిర్వహించేందుకు పార్లమెంటును

మిగతా 2లో...

# ఇస్రో... సముద్రయాన్..!

(మొదటి పేజీ తరువాయి)

మెరైన్ ఫోటోలు, వీడియోలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అలాగే సముద్ర గర్భ అన్వేషణలో భాగంగా తోడ్పడే మానవ సహిత జలంతర్గామి ఇదేనని పేర్కొన్నారు. అయితే ఈ నౌకను చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ అభివృద్ధి చేసింది. ఇక ఈ ప్రాజెక్టు మొదలైనట్లైతే భారతదేశంలో మొట్టమొదటి మానవ సహిత సముద్ర అన్వేషణ మిషన్‌గా దీనికి గుర్తింపు దక్కుతుంది.సముద్రంలోకి వెళ్లే ఆక్వానాట్‌లను ఆరు వేల మీటర్ల లోతు వరకు తీసుకువెళ్లడానికి ఓ గోళాకార నౌకను నిర్మించనున్నారు. ముందుగా ఇది 500 మీటర్ల లోతుకు మాత్రమే వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ మిషన్ కారణంగా సముద్ర గర్భంలోని పర్యావరణానికి ఎటువంటి నష్టం కలగలేదని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఇక తదుపరి ప్రయాణం సముద్రయాన్. ఇది చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీలో అభివృద్ధి అవుతున్న మత్స్య-6000 జలాంతర్గామి. ఇండియా చేపడుతున్నటువంటి తొలి మానవ సహిత డీప్ ఓషన్ సముదద్రయాన్‌లో భాగంగా దీన్ని తయారుచేస్తున్నారు. అయితే జలాంతర్గామిలో ముగ్గురు కూర్చోని.. సుమారు 6 కిలోమీటర్ల సముద్రపు లోతుకు చేరుకోవచ్చు. దీనివల్ల సముద్ర వనరులు, జీవ వైవిధ్యాన్ని సైతం అధ్యయనం చేయవచ్చు. అయితే ఈ వ్యవస్థ సముద్ర పర్యావరణానికి ఎటువంటి ముప్పు కలగించదని మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.ఇదిలా ఉండగా మరోవైపు.. బ్లూ ఎకనామిని ప్రోత్సహించడంలో భాగంగా భారత్ ఈ డీప్ ఓషన్ మిషన్ ప్రయోగాన్ని చేపట్టింది. అయితే ఈ సముద్ర గర్భంలో ఇప్పటికే అపారమైన ఖనిజ నిల్వలు ఉన్నాయి. మరో విషయం ఏంటంటే అరుదైన జీవజాలం ఇక్కడ నివాసం ఉంటోంది. వాటిని మనం సమర్థవంతంగా వినియోగించుకున్నట్లైతే.. ఆర్థికాభివృద్ధఇ, నూతన ఉద్యోగాలు సృష్టించేందుకు సాధ్యమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇక జలంతార్గామిలో కూర్చొని పరిశీలనించనటువంటి కిరణ్ రిజిజుకు దాని విశేషాల గురించి అక్కడి నిపుణులు వివరించారు. మరో విషయం ఏంటంటే 2026వ సంవత్సరం నాటికి ఈ మిషన్ కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. ఈ విషయాన్ని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ గతంలోనే లోక్‌సభలో వెల్లడించారు. ఇక ప్రయోగం విజయవంతమైతే భారత్ మరో చరిత్ర సృష్టించనుంది.

## ఏప్రిల్, మే నెలలోనే
# తెలంగాణ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలపై విస్తృత చర్చ జరుగుతోంది. కేంద్రం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహిస్తోంది. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా నియమించారు. ఆ కమిటీ విస్తృత సంప్రదింపులు జరుపుతోంది. కానీ కమిటీ ఎప్పటిలోపు నివేదిక ఇస్తుందో స్పష్టత లేదు. ముందస్తు ఎన్నికలు జరగబోవని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ కు ముందస్తు ఎన్నికలు జరగకపోతే.. ఐదు రాష్ట్రాల ఎన్నికలను వాయిదా వేసేలా రాజ్యాంగ సవరణ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయిప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో జమిలీ ఎన్నికల బిల్లు పెడతారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. కానీ.. పెట్టే అవకాశాలు ఉన్నాయని ఎక్కువ మంది నమ్ముతున్నారు. కోవింద్ కమిటీ ఎప్పుడైనా నివేదిక ఇవ్వవొచ్చని అంటున్నారు. జమిలీ ఎన్నికలు పెట్టాలంటే.. ఐదు రకాల రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుందని .. ఇప్పటికే కేంద్రం పార్లమెంట్ లో తెలిపింది. అందుకే ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని అంటున్నారు. ఇప్పటి వరకూ పార్లమెంట్ సమావేశాల ఎజెండాను కేంద్రం ప్రకటించలేదు. రెండు, మూడు రోజుల్లో దీనిపై ప్రకటన చేసే అవకాశం ఉంది. ఇండియా అనే పేరును భారత్ గా మార్చడంతో పాటు పలు కీలక అంశాలపై బిల్లులు పెట్టబోతున్నారన్న చర్చ జరుగుతోంది. ఈ చర్చను కేంద్రం ఇలా సాగనిస్తోది కానీ... ఎన్నికలపై క్లారిటీ ఇవ్వడం లేదు. తెలంగాణ ప్రభుత్వ పదవీ కాలం జనవరితో ముగిసిపోతుంది. ఆ తర్వాత ఆపద్ధర్మంగా కూడా కొనసాగే అవకాశం ఉండదు. ఎందుకంటే ఎన్నికలు జరగలేదు కాబట్టి.. ప్రజా ప్రతినిదులే ఉండరు. రాష్ట్రపతి పాలన విధించాల్సి వస్తుంది. కనీసం ఆపద్దర్మ ముఖ్యమంత్రిగా ఉన్నా... అధికారంలో ఉన్నట్లుగా ఉంటుంది కానీ.. రాష్ట్రపతి పాలనలో అంతా గవర్నర్ చూసుకుంటారు. ఇక్కడే కీలక పరిణామాలకు కారణం అయ్యే అవకాశం ఉంది. బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో జరిగిన చిట్‌చాట్‌లో మంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మరికొన్ని నెలల్లో తెలంగాణలో ఎన్నికలు రానున్నాయని భావిస్తున్న సమయంలో మంత్రి చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారి తీశాయి. ఇదిలా ఉంటే షెడ్యూల్ ప్రకారం చూస్తే అక్టోబర్ 10వ తేదీని నాటికి తెలంగాణ ఎన్నికలకు నోటిఫికేషన్ రావాల్సి ఉంది. ఒకవేళ అనుకున్న సమయానికి ఎన్నికల నోటిఫికేషన్ వస్తే.. తెలంగాణలో ఈ ఏడాది డిసెంబర్‌లో ఎన్నికలు జరుగుతాయి. అలా కాకుండా మంత్రి కేటీఆర్ చెప్పినట్లుగా జరిగితే మాత్రం ఏప్రిల్ లేదా మే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి.

# పంచాయితీ కార్యదర్శులకు కొత్త జీతాలు

**హైదరాబాద్- ప్రభాత సూర్యుడు:** తెలంగాణలో పంచాయతీ కార్యదర్శులకు తెలంగాణ సర్కార్ శుభవార్త. రెగ్యులరైజ్ చేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల (జేపీఎస్) వేతనాలను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. జేపీఎస్ లను రెగ్యులరైజ్ చేసి నాలుగో తరగతి కార్యదర్శులుగా మార్చిన సంగతి తెలిసిందే. అయితే కొత్త, పాత వేతనాలు ఇవ్వకపోవడంతో గందరగోళం నెలకొంది. దీనిపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా స్పందించారు. ఆయా జేపీఎస్ ల వేతనాలకు సంబంధించిన బిల్లులను వెంటనే సిద్ధం చేసి మండల ఉప ఖజానా కార్యాలయాలకు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. బిల్లుల ఆధారంగా ఎస్టీవీల ద్వారా వేతనాలు చెల్లించాలని జిల్లా ట్రెజరీ అధికారులకు కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. నాలుగో తరగతి కార్యదర్శులుగా కొత్త పే స్కేల్ ప్రకారం వేతనాలు అందుతాయి. రాష్ట్రంలో 2019 ఏప్రిల్‌లో జేపీఎస్ నియామకం జరిగిందని.. అప్పట్లో మూడేళ్ల ప్రొబేషనరీ పీరియడ్ ఉంటుందని, ఆ తర్వాత సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేస్తారనే షరతుతో ఉద్యోగాలు ఇచ్చారు.

# కారు స్పీడుకు బ్రేక్..!

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళన చెందుతున్నారు. అసంతృప్తులను బుజ్జగించేందుకు ప్రయత్నించిన ఫలితం లేకపోవడంతో అభ్యర్థుల్లో కలవరం మొదలైంది. పైగా నాలుగు నెలల ముందే అభ్యర్థులను ప్రకటించడంతో వచ్చే రెండు మాసాలు జరగబోయే పండుగలు ఆర్థిక భారంగా మారాయి. పండుగలకు ప్రజలకు సహకరించకపోతే ఎక్కడ వ్యతిరేకత వస్తుందని భావనతో అభ్యర్థులు తప్పని పరిస్థితుల్లో ఆర్థిక భారాలను మోస్తున్నారు. పైగా సొంత క్యాడర్‌ను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో ఇప్పటి నుంచే అభ్యర్థులు రోజుకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. క్యాడర్ లో ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి కారణంగా కేసీఆర్ చరిష్మా కూడా రోజురోజుకు తగ్గిపోతుంది. ఈ నేపథ్యంలోనే ప్రతిపక్షాలు బలపడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల కుండా ప్రతిపక్షాలన్నీ ఏకం కావడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో కారు స్పీడ్ కు బ్రేకులు పడే పరిస్థితి నెలకొంది. దీంతో సెట్టింగ్ ఎమ్మెల్యేలు గెలిచే అవకాశం కనిపించడం లేదు.ఎన్నికలంటే ఎంతో ఇంట్రెస్ట్‌గా ముందుకెళ్లే కె?సీ?ఆర్ చరిష్మా రోజురోజుకు తగ్గిపోతుంది. ఓటర్లను మచ్చిక చేసుకునే రాజకీయ చాణిక్యుడుగా పేరుందిన కేసీఆర్ కు ప్రజల ఆదరణ తగ్గుతుంది. ఎన్నికల ముందు అనేక సంక్షేమ పథకాలతో జిమ్మిక్కులు చేస్తూ ప్రజల దృష్టి మళ్లిస్తున్నారు. ఈ నేపథ్యంలో అంతా తనకు అనుకూలంగా ఉందని భావించే లోపు ప్రజల నుండి సంతృప్తి కూడా ఎదుర వుతుంది. తమ సమస్యలు పరిష్కరించాలని ఆయా రంగాలలో పనిచేసే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళన బాట పడుతున్నారు. వారికి గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఆందోళనలను ఉధృతం చేస్తున్నారు. రోజులు, నెలలు తరబడి ఆందోళన చేస్తున్న ప్రభుత్వం ప్రకటించ కపోవడంతో కిందిస్థాయి ఉద్యోగస్తుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుంది. ప్రజా ప్రతినిధుల తీరతో పై స్థాయి అధికారులు సైతం అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తుంది. గతంలో పంచాయతీ కార్యదర్శులు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరిం చాలని నెలల తరబడి ఆందోళన చేశారు. అయినా వారి సమస్యలను పరిష్కరించలేదు. చివరికి పంచాయతీ కార్యదర్శలను చేసిన సేవలను గుర్తించి క్రమబద్ధీకరిస్తామని ప్రకటించారు కానీ అది కూడా ఇప్పటివరకు అమలు కాలేదు. అదేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బంది, మెప్మా లో పనిచేసే సిబ్బంది నెలల తరబడి సమ్మె చేశారు. ఇప్పుడు అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. త్వరలో ఆయా కళాశాలలో పనిచేసే కాంట్రాక్టు అధ్యాపకులు కూడా సమ్మె చేసేందుకు సిద్ధమ వుతున్నారు. దీనికి తోడు అనేక సంక్షేమ పథకాలు అమలులో నిజమైన అర్హులకు రాకపోవడంతో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. అన్ని వర్గాల ప్రజల నుండి వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో కేసీ?ఆర్ చరిస్మా పడిపోతుందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.అధికార బీఆర్ఎస్ పార్టీలో వ్యతిరేకత తీవ్రతరం అవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 స్థానాల్లో అధికార బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వీరి పనితీరుపై ద్వితీయ శ్రేణి క్యాడర్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ఉమ్మడి జిల్లాలోని నాగార్జునసాగర్, దేవరకొండ, కోదాడ, నల్గొండ నియోజవర్గాలలో అభ్యర్థులను మార్చాలని బీఆర్ ఎస్ నాయకులు పట్టుబ డుతున్నారు వారికి వ్యతిరేకంగా సభలు సమావేశా లు నిర్వహిస్తూ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, కవితలకు ఇప్పటికే కలిసి విన్నవించుకున్నారు. వారి నుంచి బుజ్జగింపులే తప్ప ఇతర ఏ హామీ రాకపోవడంతో క్యాడర్ మొత్తం అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తుంది. రెబల్గా పోటీ చేసేందుకు వెనకాడ బోమని ప్రకటనలు చేస్తూ హెచ్చ రిస్తున్నారు. మిగిలిన సూర్యాపేట, హుజూర్నగర్, మిర్యాలగూడ, నకిరేకల్, భువనగిరి, మునుగోడు, ఆలేరు తుంగతుర్తి నియోజకవర్గాలలో కింది స్థాయి కేడర్లో నేతల పనితీరు పట్ల తీవ్ర అసంతృప్తి బయట పడుతుంది. తమ నేతల ముందు గంభీరంగా ఉన్నప్పటికీ బయట మాత్రం అధికార టీఆర్ఎస్ లో ఉండడం వల్ల తమకేమీ లాభం కాలేదని లోలోపుల మదన పడుతున్నారు. కొన్నిచోట్ల క్యాడర్ బహిరంగంగానే నేతల తీరుపై విమర్శలు చేస్తున్నారు. ఇటీవల అమలవుతున్న దళిత, బీసీ, మైనార్టీ బంధు, గృహలక్ష్మి లాంటి పథకాలు సొంత పార్టీ కార్యకర్తలకే ఇవ్వడం వల్ల ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుంది. కార్యకర్తల్లోనూ కొందరికే పథకాలు దక్కడంతో మిగతావారు అసంతృప్తిలో ఉన్నారు. పథకాలు రాక నిజమైన పేదలు ఎక్కువమంది ప్రభుత్వం, ఎమ్మెల్యేల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమం అందుతుందని వేలాది రూపాయలు ఖర్చుపెట్టి దరఖాస్తు చేసుకున్న అవి రాక పోవడంతో తీవ్ర నిరాశలో ఉండి ప్రజాప్రతినిదుల పై మండిపడుతున్నారు. మొత్తం మీద అధికార బీఆర్ఎస్ పార్టీపై, ప్రజాప్రతినిదులపై అసంతృప్తి వెలవడుతుంది.ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచి హ్యాట్రిక్ సాధించాలన్న కేసీఆర్ ప్రతి 15 రోజులకు ఓసారి నియోజకవర్గాలలో ప్రత్యేకంగా సర్వేలు చేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేల పనితీరు, వారి మీద ప్రజలకు ఉన్న ఆదరభిమానాలు, బలాలు బలహీనతలు, ప్రతిపక్ష పార్టీల బలాలు బలహీ నతలను ఎప్పటికప్పుడు సర్వేల ద్వారా తెలుసుకుంటున్నారు. నేతలపై ఉన్న వ్యతిరేకతను నివారించేందుకు నేతలకు దిశ, నిర్దేశం చేస్తున్న ఫలితం లేకుండా పోతుంది అసంతృప్తిగా ఉన్న కింది స్థాయి క్యాడర్ ను ఒకటికి నాలుగు సార్లు బుజ్జగించి చివరికి వినకపోతే బెదిరింపులకు దిగుతున్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం. సర్వే రిపోర్ట్ లు ఎలా వస్తుందో బాస్ నుండి నుండి ఎలాంటి చివాట్లు పడాల్సి వస్తుందోనని నేతల్లో టెన్షన్ నెలకొంది. దీనికి తోడు వచ్చే రెండు మాసాల్లో వినాయక చవితి దసరా దీపావళి వంటి పెద్ద పండుగలు ఉన్నాయి. వీటికి పెద్ద ఎత్తున చందాలు రాయాల్సి ఉంటుందని ఇది ఇప్పటి నుంచే తలకు మించిన భారం మని ఆందోళన చెందుతున్నారు.

కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలకు కంచు కోటగా నిలిచిన ఉమ్మడి నల్గొండ జిల్లా మారిన రాజకీయ సమీకరణ రీత్యా గులాబీ మయంగా మారింది. ఇప్పుడు ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల వ్యతిరేకత వల్ల తిరిగి కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు పుంజుకుంటున్నాయి. కాంగ్రెస్‌తో రాజకీయ ఉద్దండులు ఉన్న ఈ జిల్లాలో కమ్యూనిస్టులు తోడు కావడంతో ప్రతిపక్షాల బలం మరింత పెరిగింది. పార్టీని శాసించే స్థాయిలో ఉన్న కుందూరు జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర్ రెడ్డి నేతలు ఈ జిల్లాలోనే ఉన్నారు. వీరు ప్రాతినిధ్య వహించేందుకు ప్రయత్నిస్తున్న నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున పట్టు ఉన్నది. దీనితోడు ఒక్కొక్కరు మరో రెండు, మూడు నియోజకవర్గాలలో గెలుపోవటములు ప్రభావితం చూపే స్తాయిలో ఉన్నారు. ఆ నియోజకవర్గాలలో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఉన్న వ్యతిరేకత వీరికి లాభం చేకూరుస్తుందని, వీరికి సునాశయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# భారీగా పెరుగుతున్న డెంగ్యూ కేసులు

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

తెలంగాణ రాష్ట్రంలో డెంగ్యూ కేసులు రోజురోజుకు పెరుగుతుండడం ఆందోళన కల్గిస్తోంది. నెల వయసున్న చిన్నారుల నుంచి వయోవృద్దుల దాకా డెంగ్యూ బారిన పడుతున్నారు. దీంతో ఆస్పత్రులకు జనం క్యూ కడుతున్నారు. 2023 ఆగస్టు నెలలో ఒక హైదరాబాద్ లోనే వెయ్యి 171 కేసులు నమోదయ్యాయి. అంతకుముందు నెలతో పోలిస్తే 164 కేసులు ఎక్కువ నమోదయ్యాయి. 2023 జనవరి నుంచి ఆగస్టు నెలాఖరు వరకు తెలంగాణలో మొత్తం 2 వేల 972 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. జూలై నెలాఖరు వరకు నమోదైన 961 కేసుల నుంచి ఇది ఒక్కసారిగా పెరిగింది. వీటిలో అత్యధికంగా గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో ఒక వెయ్యి 562 కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.డెంగ్యూ కేసులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో జ్వరంతో వచ్చే వారిని గుర్తించి.. ముందుగా వైద్య పరీక్షలు చేస్తున్నారు వైద్య సిబ్బంది. ఆ తర్వాత వైద్య పరీక్షల రిపోర్టుల ప్రకారం.. రోగులకు చికిత్స అందిస్తున్నారు. అయితే.. వర్షాకాలంలో డెంగ్యూ కేసులు పెరగడం సర్వసాధారణమంటున్నారు డాక్టర్లు. డెంగ్యూ కేసులను ఎదుర్కొనేందుకు అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు సిద్ధంగా ఉన్నాయని ఆరోగ్య శాఖ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. డెంగ్యూ కేసుల నివారణకు గ్రేటర్ హైదరాబాద్ లో జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. బస్తీలు, కాలనీల్లో ఫాగింగ్ చేస్తున్నారు. డెంగ్యూ లక్షణాలు ఉంటే సొంతంగా మెడిసిన్స్ వాడొద్దని డాక్టర్లు సూచిస్తున్నారు. దగ్గరలోని ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి డాక్టర్లకు చూపించుకోవాలని సలహా ఇస్తున్నారు. సకాలంలో చికిత్స తీసుకుంటే మెరుగైన ఫలితాలు ఉంటాయంటున్నారు.

## దేశంలో మరోసారి కలకలం రేపుతోన్న
# నిఫా వైరస్

(మొదటి పేజీ తరువాయి)

కేర్ యూనిట్ (ఎఅజ)లో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 4, 9 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు పిల్లలు, 10 నెలల శిశువు కూడా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. మృతి చెందిన ఇద్దరి నమూనాలను పూణేలోని ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. ఆ ఫలితాలు మంగళవారం సాయంత్రానికి వస్తాయని పేర్కొన్నారు. మరోవైపు నిఫా వైరస్ అనుమానంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ శాఖ మంత్రి వీణా జార్జ్ సోమవారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు.కాగా దక్షిణ భారతదేశంలో తొలిసారి నిఫా వైరస్ కేసు మే 19, 2018లో కోజికోడ్ జిల్లాలోనే బయటపడింది. ఈ వైరస్ కారణంగా 2018, 2021లో మరణాలు నమోదయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. జంతువుల నుండి ప్రజలకు ఈ వైరస్ వ్యాపిస్తుంది. కలుషితమైన ఆహారం, ఈ వ్యాధి బారినపడిన వారి నుంచి ఇది నేరుగా మరో వ్యక్తికి సంక్రమిస్తుంది. ఈ వైరస్ లక్షణాలు తొందరగా బయటపడవు. ఈ వైరస్ కొందరిలో మెదడువాపుకు కారణమవుతుంది. ఒకసారి ఈ వైరస్ ఒంట్లోకి ప్రవేశించాక సాధారణంగా సగటున తొమ్మిది రోజుల్లో లేదా 4 నుంచి 15 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి.

# కమలం బరిలో జీవిత, జమున, విజయలక్ష్మి, జయసుధ

(మొదటి పేజీ తరువాయి)

అందుకోసం దరఖాస్తులు కూడా చేసుకున్నారు. అయితే.. అందులో జీవితా రాజశేఖర్ అప్లికేషన్ మాత్రం ప్రత్యేక చర్చకు తెరలేపింది. ఎందుకంటే.. అందరిలా జీవితా రాజశేఖర్ కూడా ఒక్క దరఖాస్తుతో సరిపెట్టాలేదంట మరి. ఏకంగా నాలుగు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోందిముఖ్యంగా.. హైదరాబాద్ నగరం నుంచే పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తోన్న జీవితా రాజశేఖర్.. నాయకత్వానికి 4 స్థానాలను ఆప్షన్‌గా ఇచ్చారట. నగరంలోని జూబ్లీ హిల్స్, సనత్ నగర్, కూకట్ పల్లి, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏదో ఓ చోటు నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారంట. ఇప్పటికే.. నగరంలో బీజేపీ టికెట్ల కోసం పోటీ ఎక్కువగా ఉండటంతో.. తాను అనుకున్న స్థానం నుంచి నాయకత్వం అవకాశం కల్పించకపోతే మొదటికే మోసం వచ్చే అవకాశం ఉందన్న ముందుచూపుతో.. తాను పోటీ చేయాలనుకుంటున్న నాలుగు స్థానాల కోసం దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది.మొత్తానికి ఈసారి ఎలాగైనా ఎన్నికల బరిలో నిలవాలని గట్టిగా ఫిక్స్ అయిన జీవితా రాజశేఖర్.. ఈ నాలుగింటిలో.. ఏదో ఓ స్థానం నుంచి టికెట్ ఇవ్వాలని బీజేపీ నాయకత్వాన్ని అంతే గట్టిగా కోరుతున్నారని సమాచారం. ఈ మేరకు ఇప్పటికే చర్చలు కూడా జరుగతున్నాయని తెలుస్తోంది. మరి.. అధిష్ఠానం ఈ నాలుగింటిలో ఎక్కడ నుంచి పోటీకి అవకాశం కల్పిస్తుందో.. అసలు పోటీకి ఛాన్స్ ఇస్తుందా లేదా అన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది.తెలంగాణలో సాకేంతికంగా కేవలం ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండగా.. సర్వేలు చెప్తున్న దాని ప్రకారం ఆ సంఖ్య రెండంకెలకు పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో.. కొంచెం జాగ్రత్త పడితే మంచి ఫలితాలు రాబట్టొచ్చన్న వాదన వినిపిస్తోంది. ఈ క్రమంలోనే.. అభ్యర్థుల ఎంపిక విషయంలో అంతే జాగ్రత్తగా వ్యవహరించాలని నాయకత్వం ఆలోచిస్తోందని సమాచారం.

# 15న బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశపరుస్తున్నారని మరికొందరు భావిస్తున్నారు. అలాగే ఎన్నికలకు ముందు ఉమ్మడి పౌరస్మృతి అమలు, ఓబీసీ వర్గీకరణకు జస్టిస్ రోహిణి కమిషన్ చేసిన సిఫార్సుల ఆమోదం వంటివి చర్చించేందుకే అని పలువురు చెబుతున్నారు. అలాగే ఈ సమావేశాల్లో వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లును కేంద్రం తీసుకురానుందని ఇటీవల జోరుగా ప్రచారాలు సాగాయి. వాస్తవానికి శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలను కలిపి నిర్వహించేందుకు రాజ్యాంగంలో అయిదు ఆర్టికల్స్‌ను సవరించాల్సి ఉంటుంది. అలాగే రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం కూడా సాధించాల్సి ఉంటుంది.అలాగే అన్ని రాష్ట్ర ప్రభుత్వాల అంగీకారం తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే ఎన్నికలకు అదనంగా ఈవీఎంలు, వీవీప్యాట్‌లు సేకరించాల్సి ఉంటుంది. అలాగే వీటన్నింటిపైన నిర్ణయ తీసుకునేందుకే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ముందుగా నిర్వహించనున్నారున్న ఊహగాణాలు ఉన్నాయి. అయితే ఈ సమావేశాలను పార్లమెంట్ నూతన భవనంలో నిర్వహించే అవకాశం ఉంది. ఇదిల ఉండగా ఈ ఏడాది చివర్లో.. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అలాగే వచ్చే ఏడాదిలో అరుణాచల్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, సిక్కిం, హర్యాణా రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఓ వైపు జమిలి ఎన్నికలు నిర్వహిస్తారని కొందరు నేతలు చెబుతుండగా.. మరికొందరు నేతలు వాటిని ఖండిస్తున్నారు. దీంతో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎలాంటి ప్రతిపాదనలు చేయనున్నారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. అయితే ఏం జరగనుందో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## ఆవిరవుతున్న భారత ప్రజాస్వామ్యానికి
# పౌరుల ఓట్లే ప్రాణవాయువు



**మేం చదువుకున్నాం, మాకు సివిలైజేషన్ తెలుసు.!**
**మాకు అన్ని తెలుసు..!!**
**ఇలా అనుకునే వారికే ఈ వ్యాసం అంకితం**

**ఓ చదువుకున్న మేధావులారా..!**

**మేము అక్ష్యరాస్యులం, చదువుకున్నం అనుకుంటున్న అక్షరాస్యులారా..!! చదవడం, వ్రాయడం కాదు విజ్ఞానవంతుల లక్షణం, మీకంటే నిరక్షరాస్యులే మేలు!!**

**అసలు విషయంలోకి వద్దాం.**

మన భారతదేశం విభిన్న మతాలు, జాతులు,సంస్కృతులు, ఆచారాలు, నమ్మకాలతో కూడుకున్న నిండుకుండలా ఉన్న ఉపఖండం అన్న విషయము అందరికీ తెలిసిందే, మన దేశంలో అటవీ సంపదకు కొదవలేదు, నీటి సంపదకు కొరత లేదు మానవసంపదకు ( యువతకు)అసలే కొదవలేదు

ప్రపంచ దేశాలకు ఆహార ఉత్పత్తులను ఎగుమతులు చేసే వ్యవసాయ పంటలకు, వాణిజ్య పంటలకు, నిత్యావసర కూరగాయ పంటలను పండిస్తున్న మన దేశం ప్రపంచ దేశాలకు బువ్వ పెడుతున్న దేశం మనది. చారిత్రాత్మకంగా మన దేశానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకొని ప్రపంచంలోనే ప్రత్యేకతను చాటుకుంటున్న మన భారత్, దేశంలోని నూటికి 70 నుండి 80% శాతం ప్రజలు వ్యవసాయ రంగాన్ని నమ్ముకుని బ్రతుకుతూ ఆయా ప్రపంచ దేశాలకు ఆహార ఉత్పత్తులను సమకూరుస్తూ వారి ఆహార అవసరాలను తీరుస్తున్నారు.అక్షర జ్ఞానం తెలవని ఆ నిరక్షరాశులే కదా నిజమైన మేధావులు.

ఇంత ఘనమైన మన దేశ అన్నదాతలు ప్రపంచ ప్రజలకు బువ్వ పెడుతున్న మన అన్నదాతలు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ?

**విజ్ఞానవంతులుగా చెప్పుకుంటున్న ఓ మేధావులారా?**

దేశంలో నిరుద్యోగము, ఆకలి చావులకు కారకులు ఎవరు?, కూడు, గూడు, గుడ్డ లేక మన జనం బిక్షగాళ్లుగా ఎందుకు జీవనం సాగిస్తున్నారు ? మన దేశ ప్రజల దుస్థితికి కారణం అక్షరజ్ఞానులుగా, మేధావులుగా చెప్పబడుతున్న సో కాల్డ్ విజ్ఞానవంతులదే కదా ఈ పాపం!!!

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం, అన్ని దేశాల రాజ్యాంగ గ్రంథాలను విపులంగా పరిశీలించి మన దేశానికి పార్లమెంటరీ ప్రజాస్వామిక లిఖిత రాజ్యాంగమే మేలని భావించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారధ్యంలో అప్పటి మేధావులు ఎంతో గొప్పగా రచించిన గ్రంథమే మన భారత రాజ్యాంగ మన్న విషయము విస్మరించరాదు.

మన భారత రాజ్యాంగంలో ప్రజాస్వామిక ఎన్నికలను ప్రామాణికంగా తీసుకొని ప్రజాస్వామిక బద్ధంగా దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల శాసనసభలకు కేంద్రంలో లోకసభ మరియు రాజ్యసభ( పార్లమెంట్) లకు ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలను నిర్వహించి ఆయా రాష్ట్ర కేంద్ర, ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడానికి దేశ పౌరుల ఓటు అనే ఆయుధంతో ఎన్నికలను నిర్వహించి ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడానికి మన రాజ్యాంగం భారత ఎన్నికల కమిషన్ కేంద్రం మరియు రాష్ట్రాలలో ఎన్నికలను నిర్వహించడానికి ఆయా రాష్ట్రాలలో స్వయం ప్రతిపత్తి గల రాష్ట్రాల ఎన్నికల సంఘాలను నిస్పక్ష పాతంగా ఎన్నికలను నిర్వహించుకుని రాజ్యాంగ సూత్రాలకు అనుకూలంగా కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకొనుటకు రాజ్యాంగం రహస్య బ్యాలెట్ తో అర్హతగల (సమర్థులైన) ప్రజాప్రతినిధులను ఎన్నుకొని ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకొని బంధుప్రీతి లేకుండా సుపరిపాలన అందించడానికి మన రాజ్యాంగం సువర్ణ అవకాశం కల్పించింది.

విధిగా ఓటు అర్హత ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాలకు స్వచ్ఛందంగా వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకొని ఎన్నికలలో పోటీ చేసే నిస్వార్థం గల అభ్యర్థులను ఎన్నుకొని మంచి ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడానికి రాజ్యాంగం పౌరులకు అవకాశం కల్పించింది.

దేశంలో నిర్వహిస్తున్న ప్రతి ఎన్నికలలోనూ ఓటింగ్ సరళి నూటికి 50 నుండి 60 శాతం మాత్రమే ప్రతి ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఓటు శాతం 80 నుండి 90 శాతం వరకు ప్రతి ఎన్నికలలో పోలింగ్ శాతం ఉంది, కానీ పట్టణ ప్రాంతాలను విద్యావంతులు అధికంగా నివసిస్తున్న పట్టణాలలో పోలింగ్ ఆవరేజ్ గా 40 నుండి 50 శాతం పోల్ కావడం నిజంగా చింతించాల్సిన విషయం. అక్షరాస్యులమని చెప్పబడుతున్న సోకాల్డ్ విద్యావంతులు ఎన్నికల రోజున పోలింగ్లో తమ ఓటు హక్కును వినియోగించుకోకపోవడం వలన నిజమైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోలేక పోతున్నాము.

ఇదే అదునుగా విచ్చలవిడిగా మద్యం, ఓటుకు నోటు పేరుతో డబ్బులను పంచుతూ నేర చరిత గల వారు ఎన్నికలలో గెలిచి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కులాల మతాల పేరుతో ప్రజలను విభజించి దొంగ ఓటర్లను సృష్టించి ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాలలో చొరబడి అవినీతి పాలన చేస్తూ అనతి కాలంలోనే కోట్ల రూపాయలను సంపాదించి ప్రజలను పాలనకు దూరంగా ఉంచుతున్నారు. ప్రజల మౌలిక అవసరాలను, ప్రజలకు ప్రాముఖ్యత గల విద్య, వైద్యం, మెరుగైన రవాణా సౌకర్యాలు,నిరుద్యోగ సమస్య మహిళల భద్రత శిశు మరణాల లాంటి ప్రధానమైన సమస్యలపై దృష్టి సాధించలేక పోతున్నారు.

మేధావులు ప్రతి స్పందించకపోతే నీచులు రాజ్యాలు ఏలుతారు. చదువు వచ్చినవాడు, వ్రాయ వచ్చినవాడు విజ్ఞానవంతుడు కాదు సామాజిక స్పృహ ఉన్నవాడే నిజమైన అక్షరాస్యుడు.

**అందుకే అక్షరాస్యులుగా చెప్పబడుతున్న ఓ మేధావులారా, ఓ పట్టణ ప్రాంత పౌరులారా (ఓటర్ మహాశయులారా) మీ ఓటు ఓటర్ లిస్టులలో ఉన్నదో లేదో వెంటనే తెలుసుకోండి!!!**

ఓటర్ లిస్టులో లక్షలాది ఓట్లు తొలగించినట్లు దొంగ ఓట్లు నమోదు చేస్తున్నట్లు సమాచారం

ప్రజాస్వామ్య వాదులారా వెంటనే స్పందించండి. ముఖ్యంగా పట్టణ ప్రాంత ఓటర్ మహాశయులారా మీరు పోలింగ్ రోజు విధిగా ఆయా పోలింగ్ స్టేషన్లకు వచ్చి మీ అమూల్యమైన ఓటును ఉపయోగించుకొని స్వచ్ఛమైన పాలన అందించే రాజకీయ పార్టీ అభ్యర్థులను ఎన్నుకొని నీతివంతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడంలో మీరు భాగస్వాములు కండి. అందువలన అతి తొందర్లో రాబోతున్న ఎన్నికలలో విధిగా అందరూ తమ ఓటును నమోదు చేసుకుని విధిగా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకొని నిజమైన అర్హత కలిగిన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉన్నది. ముఖ్యంగా పట్టణ ప్రాంత ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

**కస్తా శంకర రావు**
**చీఫ్ ఎడిటర్, ప్రభాత సూర్యుడు**

## కోట దామోదర్‌కు
# జాతీయ పురస్కారం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన రచయిత కోట దామోదర్ కు తెలుగు వెలుగు లెజండరీ జాతీయ పురస్కారం లభించింది. ఈ నెల 17 న నిర్వహించనున్న విశ్వకర్మ జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆద్వర్యంలో నిర్వహించే తెలుగు భాష దినోత్సవం సందర్భంగా ఏపీ, తమిళనాడు, కర్ణాటక, ఒడిశా కవులకు పురస్కారాలు అందజేయనున్నారు. ఇందులో గుమ్మడవెల్లి కి చెందిన కోట దామోదర్ కు లెజండరీ పురస్కారం అందజేయనున్నారు.




# కాంగ్రెస్‌లో సీనియర్ల సీట్లకే ఎసరు

(మొదటిపేజీ తరువాయి)


నినాదాలు చేశారు. స్క్రీనింగ్? కమిటీ భేటీలో రేవంత్?తో కొమ్మూరి ప్రతాప్? రెడ్డిపై తీవ్రస్థాయిలోనే పొన్నాల అభ్యంతరం వ్యక్తం చేసినట్టు ప్రచారం జరిగింది. తనకు తెలియకుండా నియోజకవర్గంలో కొమ్మూరికి డీసీసీ ప్రెసిడెంట్? పదవి ఎట్లా ఇస్తారంటూ ఆయన ప్రశ్నించినట్టు టాక్?. వరంగల్? ఈస్ట్?లో కొండా సురేఖ, ఎర్రబెల్లి స్వర్ణ మధ్య పోరు జరుగుతున్నది. వరంగల్? వెస్ట్? (హనుమకొండ)లో డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్?రెడ్డి, జంగా రాఘవరెడ్డి మధ్య వైరం ఉంది. గతంలో హనుమకొండ జిల్లాకు వస్తున్నారన్న కారణంతో క్రమశిక్షణ ఉల్లంఘించారని ఆరోపిస్తూ జిల్లా కాంగ్రెస్? పార్టీ నుంచి రాఘవరెడ్డిని నాయిని రాజేందర్?రెడ్డి సస్పెండ్? కూడా చేశారు. ఇది ముదిరి గాంధీభవన్? దాకా చేరింది. పరకాల నుంచి కొండా మురళి టికెట్? ఆశిస్తుండగా.. ఇనుగాల వెంకటరామిరెడ్డి పోటాపోటీగా ప్రయత్నిస్తున్నారు. ప్రచారమూ చేసుకుంటున్నారు. వాళ్ల పంచాయితీ కూడా గాంధీభవన్? గడపను తాకింది. వర్ధన్నపేటలోనూ సిరిసిల్ల రాజయ్య, నడిమింట్ల శ్రీనివాస్? మధ్య పోటాపోటీ నెలకొంది.గజ్వేల్? టికెట్? కూడా కాంగ్రెస్?లో హాట్? కేకే. సీఎం కేసీఆర్? ప్రాతినిధ్యం వహిస్తున్న ఆ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్? తరఫున పోటీకి తూముకుంట నర్సారెడ్డి, బండారు శ్రీకాంత్? రావు సై అంటున్నారు. టికెట్? తనదేనంటూ ఇరు వర్గాలు గొడవలకు దిగుతున్నాయట. ఆ రెండు వర్గాలు దాడులు చేసుకున్నాయని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. నియోజకవర్గాల్లోని నేతల సంగతి పక్కనపెడితే.. అసలు పార్టీలోని పెద్ద నేతల మధ్యనే సఖ్యత లేదన్నదని కేడర్? అంటున్నది. పెద్ద లీడర్లు పైపైకి నవ్వుకుంటూ మాట్లాడినట్టే ఉన్నా.. లోలోపల మాత్రం రగిలిపోతూనే ఉన్నారు. ఐదు రోజుల కిందట జరిగిన కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి ఇష్యూ హాట్? టాపిక్? అయింది. అసలు తనకు విలువే లేకుండా పోతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ కమిటీలోనూ చోటు కల్పించలేదని లోలోపల మండిపడుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఇటు ఉత్తమ్? కుమార్? రెడ్డి, రేవంత్?రెడ్డి మధ్య కూడా సంబంధాలు అంతగా లేవన్నది పార్టీ వర్గాలు చెప్తున్నాయి. ఇటీవల ఉత్తమ్?కు జాతీయ స్థాయిలో ప్రాధాన్యం పెరిగింది. కీలకమైన కేంద్ర ఎన్నికల కమిటీలో చోటు దక్కింది. రేవంత్, జగ్గారెడ్డి సీఎల్పీలో నవ్వులు చిందించినా.. పరోక్షంగా మాత్రం కత్తులు దూసుకుంటున్నారని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇట్ల కీలక నేతల మధ్యే సఖ్యత లేకుంటే.. పార్టీకి నష్టం తప్పదన్న ఆందోళన కేడర్?లో వ్యక్తమవుతున్నది. ఉమ్మడి కరీంనగర్? జిల్లాలో నేతల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. కరీంనగర్? బరి నుంచి తప్పుకున్న పొన్నం ప్రభాకర్?.. హుస్నాబాద్?నుంచి టికెట్? కోసం అప్లై చేసుకున్నారు. అక్కడి నుంచి పోటీ చేయాలని పట్టుదలతో ఉన్నారు. ఇదే స్థానం పోటీకి ప్రవీణ్?రెడ్డి సై అంటున్నారు. అయితే.. ప్రవీణ్?రెడ్డి కాంగ్రెస్?ను వీడి బీఆర్?ఎస్?లోకి వెళ్లి.. అక్కడ టికెట్? రాకపోవడంతో మళ్లీ కాంగ్రెస్?లో చేరారని పొన్నం వర్గం వాదిస్తున్నది. ఇప్పటికే పొన్నంతో పాటు ప్రవీణ్? రెడ్డి కూడా అక్కడ గ్రౌండ్? వర్క్? స్టార్ట్? చేసేశారన్న చర్చ జరుగుతున్నది. మరోవైపు కరీంనగర్?లో కొత్త జైపాల్?రెడ్డి, కొణగాల మహేశ్, మేనేని రోహిత్?రావు, రమ్యరావు, రిషిత్? రావు మధ్య తీవ్రమైన పోటీ ఉంది. కొత్త జైపాల్?రెడ్డి.. ఇటీవల భారీ కాన్వాయ్?తో వచ్చి కాంగ్రెస్? పార్టీలో చేరారు. టికెట్? ఆయనకే దాదాపు కన్ఫర్మ్? అన్న ప్రచారం జరుగుతున్నది. ఇటీవల గాంధీభవన్?లో మధుయాష్కీపై వేసిన పోస్టర్లు ఎంత కలకలం సృష్టించాయో అందరికీ తెలిసిందే. ఎల్బీ నగర్? టికెట్? ఆశిస్తున్న మధు యాష్కీకి వ్యతిరేకంగా.. ఎల్బీనగర్? కాంగ్రెస్? పేరిట పోస్టర్లు వెలిశాయి. అది వేయించింది మరో ఆశావహుడు జక్కిడి ప్రభాకర్?రెడ్డి అనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఘటన అటు తిరిగి ఇటు తిరిగి ఎల్బీనగర్? ఎమ్మెల్యే సుధీర్?రెడ్డి మీదికి మళ్లింది. అయితే, ఇప్పటికే అక్కడి నుంచి పోటీ కోసం ప్రభాకర్?రెడ్డి గ్రౌండ్?వర్క్?చేశారట. దాంతో పాటు మల్?రెడ్డి రాంరెడ్డి కూడా ఎల్బీనగర్? నుంచి టికెట్?ఆశిస్తున్నారు. ఈ టికెట్?దాదాపు మధు యాష్కీకి కన్ఫర్మ్? అయిపోతుందన్న చర్చ జరుగుతున్నది. ఈ క్రమంలోనే అక్కడ మరో ఇద్దరు ఆశావహుల నుంచి ఆయనకు ఎంతమేర మద్దతు లభిస్తుందోనని కేడర్? ఆందోళన చెందుతున్నది. బయటకు మంచిగానే ఉన్నట్టు కనిపిస్తున్నా.. లోలోపల మాత్రం ఎవరికి వారు టికెట్? తమకే దక్కుతుందన్న ధీమాతో ఉన్నారని టాక్?. ఇటీవలి కాలంలో బాగా హాట్? టాపిక్? అయిన నియోజకవర్గం మునుగోడు. ఎమ్మెల్యే పదవికి రాజగోపాల్?రెడ్డి రాజీనామా చేసి బీజేపీలోకి వెళ్లిపోవడంతో అక్కడ ఉప ఎన్నిక జరిగింది. బై పోల్?లో పోటీకి కాంగ్రెస్? తరఫున చెల్లమల్ల కృష్ణారెడ్డి, పాల్వాయి స్రవంతి, పున్నా కైలాష్? నేత టికెట్? ఆశించారు. చివరికి పాల్వాయి స్రవంతికి టికెట్? ఇచ్చారు. అయితే, ఆమె ఓడిపోయారు. ఇప్పుడు కూడా ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్? నేతల నడుమ ట్రయాంగిల్? ఫైట్? నడుస్తున్నది. చలమల్ల కృష్ణారెడ్డికి టికెట్? ఇవ్వొద్దని ఎదుటి వర్గం నేతలు పట్టుబడుతున్నారు. ఆయనకు టికెట్? ఇస్తే సహకరించబోమని తేల్చి చెప్తున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోనూ మున్సిపల్? ఫ్లోర్? లీడర్? బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ చీఫ్? శంకర్?నాయక్? మధ్య గొడవ జరుగుతున్నది. కొద్ది నెలల కింద ఓ మీటింగ్?లో రెండు వర్గాల వాళ్లు చైర్లతో కొట్టుకున్నారు. అదికూడా గాంధీభవన్? వరకు చేరింది. ఇప్పుడు ఆ ఇద్దరూ మిర్యాలగూడ టికెట్?కు అప్లై చేసుకున్నారు. వాళ్లతో పాటు జానారెడ్డి కుమారుడు రఘువీర్?రెడ్డి కూడా మిర్యాలగూడ టికెట్? కోసం పోటీ పడుతున్నారు. జానారెడ్డికి శంకర్?నాయక్? చాలా దగ్గరని పేరు. చాలా సందర్భాల్లో గొడవలు జరిగినప్పుడు శంకర్?నాయక్?ను ఆయన వెనకేసుకొచ్చారన్న వాదనలూ ఉన్నాయి.హైదరాబాద్? సిటీ పరిధిలోని పలు నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్? లీడర్ల మధ్య పరిస్థితి కొట్టుకు నే దాకా వెళ్లింది. జూబ్లీహిల్స్?పరిధిలో టికెట్?ఆశిస్తున్న విష్ణువర్ధన్? రెడ్డి, అజారుద్దీన్? వర్గాల మధ్య నెల కింద గొడవ జరిగింది. విష్ణు ప్రత్యర్థి వర్గంతో అజారుద్దీన్? సమావేశాలు నిర్వహిస్తూ ఆయనకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. నెల కింద రహమత్?నగర్?లో అజారు ద్దీన్? వర్గం మీటింగ్? పెట్టింది. దీనికి తనను ఆహ్వానించలేదని విష్ణువర్ధన్? రెడ్డి తన వర్గంతో అక్కడికి వెళ్లి.. అజారుద్దీన్?ను నిలదీశారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఉప్పల్?లో ఇటీవల రేవంత్?రెడ్డి పర్యటనలోనే లక్ష్మారెడ్డి, రజిత పరమేశ్వర్ ?రెడ్డి బాహాబాహీకి దిగారు. కార్పొరేటర్? అయిన తమ నాయకుడి పేరు, ఫొటో పెట్టలేదంటూ లక్ష్మారెడ్డి వర్గం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని పరమేశ్వర్?రెడ్డి వర్గం చింపేసింది. దీంతో ఆ ఇద్దరు నేతల అనుచరులు కట్టెలతో కొట్టుకున్నారు. కుత్బుల్లాపూర్?లో నర్సారెడ్డి భూపతిరెడ్డి, కొలను హన్మంత్? రెడ్డి ఎవరికివారు టికెట్? వస్తుందన్న ధీమాతో ఉన్నారు. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలను మొదలుపెట్టేసుకున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి మల్?రెడ్డి రంగారెడ్డి, దండెం రాంరెడ్డి అప్లికేషన్లప్పుడే తమ బల ప్రదర్శన చేశారు.

# కస్తూర్బా పాఠశాలలో ఫుడ్ పాయిజన్

## 90 మంది విద్యార్థినులకు అస్వస్థత

**నిజామాబాద్- ప్రభాత సూర్యుడు :** నిజామాబాద్ జిల్లా భీంగల్ లోని కస్తూర్బా పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ అయింది. దీంతో 90 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. సోమవారం రోజు రాత్రి భోజనం చేసిన తర్వాత నుంచి విద్యార్థినులకు కడుపు నొప్పి, వాంతులు అయ్యాయి. దీంతో పాఠశాల సిబ్బంది విద్యార్థినులను ఆస్పత్రికి తరలించారు. ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి మరీ నిజామాబాద్ కు పంపించారు. ప్రస్తుతం వీరందరి పరిస్థితి బాగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆస్పత్రులకు పరుగులు పెట్టారు. దీంతో ఆస్పత్రి ప్రాంగణం అంతా కిటకిటలాడింది. పిల్లలకు ఎలాంటి ఆహారం పెట్టారంటూ పాఠశాల సిబ్బందిపై ఫైర్ అవుతున్నారు. మీ వల్లే మా పిల్లలకు ఈ పరిస్థితి వచ్చిందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదృష్టం బాగాలేకపోతే ఇంత మంది పిల్లల పరిస్థితి ఏమయ్యుండేదో అంటూ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇక నుంచి అయినా పిల్లల ఆహారం నాణ్యత విషయంలో దృష్టి పెట్టాలంటూ సూచిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కస్తూర్భ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయింది. విషాహారం తిన్న విద్యార్థుల్లో 16 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిందర్నీ మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కస్తూర్భ పాఠశాలలో గత రాత్రి భోజనం చేసినప్పటి నుంచి విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. అస్వస్థతతు గురయ్యారు. అయినా నిర్వాహకులు పట్టించుకోలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఆరోగ్యం బాగాలేదని చెప్పినా రియాక్ట్ కాలేదని అంటున్నారు. చివరకు పరిస్థితి చేయిదాటిపోతుందన్న టైంలో ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు అక్కడే వైద్య చికిత్సలు అందించారని చెలుస్తోంది. విషయం బయటకు పొక్కకుండా డాక్టర్లను కస్తూర్భా పాఠశాలలోకి పిలిపించుకొని సీక్రెట్‌గా వైద్యం అందించారని తెలుస్తోంది. దీనిపై వివిధ మీడియాల్లో కథనాలు రావడంతో అలర్ట్ అయిన నిర్వాహకులు అప్పుడు ఆసుపత్రికి తరలించినట్టు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. రెండు కార్లలో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కొంతమంది విద్యార్థినీలు కడుపు నొప్పి భరించలేక అవస్థలు పడుతున్నారు. కొందరికి సాధారణ చికిత్స అందిస్తున్నారు. మరి కొంతమంది విద్యార్థినీలకు వెంటిలేటర్ మీద శ్వాస అందిస్తున్న పరిస్థితి ఉంది. ఇంత జరిగినా ఇంతవరకు విద్యార్థినీల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వలేదన్న విమర్శలు ఉన్నాయి. విద్యార్థులకు ప్రమాదం లేదని అసలు ఎందుకిలా జరిగిందో తెలుసుకుంటున్నామని చెబుతున్నారు వైద్యులు. కలుషిత నీరు కారణంగా ఇలా జరిగిందా.. లేకుంటే ఆహారం వల్లే ఇది జరిగిందా అనేది పిల్లలు కోలుకున్న తర్వాతే తెలుస్తుందని అంటున్నారు. ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు భగ్గుమంటున్నాయి. నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇంత జరిగినా తల్లిదండ్రులకు ఉన్నతాధికారులు సమాచారం ఇవ్వకపోవడంపై వారంతా మండిపడుతున్నారు. చికిత్స పొందుతున్న విద్యార్థులను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ పరామర్శించారు. భయపడాల్సిన పని లేదని వైద్యులు చికిత్స అందిస్తున్నారని త్వరగా కోలుకుంటారని భరోసా ఇచ్చారు.

## కెనాల్ సమీపంలో ఆర్టీసీ బస్సు బోల్తా



**భద్రాచలం- ప్రభాత సూర్యుడు :** విశాఖపట్నం మధురవాడ డిపో నుండి భద్రాచలం వెళ్తున్న లగ్జరీ ఆర్టీసీ బస్సు మంగళవారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో అదుపుతప్పింది. ఫోర్ బై గ్రామంలోని కెనాల్ సమీపంలో బోల్తా పడింది. ఘటనా సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. పదిది ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని మరో బస్సులో డొంకరాయి ఆసుపత్రికి తరలించారు. మోతుగూడెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## రెండు బైకులు ఢీ.. ముగ్గురు మృతి

**భద్రాద్రి- ప్రభాత సూర్యుడు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని టేకులపల్లి మండలం 6వ మైల్ తండా ప్రధాన రహదారిపై సోమవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా... ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. మృతి చెందిన వారి వివరాలు చూసుకుంటే టేకులపల్లి మండలంలోని రోళ్లపాడుకు చెందిన పొదేం సంతోష్(22), మడి నాగరాజు (20), టేకులపల్లి మండలంలోని లచ్చ తండాకు చెందిన బానోత్ లక్ష్మణ్ (30)గా పోలీసులు గుర్తించారు. ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మృతుల కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు చనిపోయారు అన్న విషయం తెలుసుకున్న ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆసుపత్రి వద్దకు చేరుకొని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు.

## సిద్దిపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు అక్కడికక్కడే మృతి

**సిద్దిపేట- ప్రభాత సూర్యుడు :** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు (మం) అనంతసాగర్ గ్రామ శివారులో ఆగి ఉన్న ఇసుక లారీని క్వాలిస్ వాహనం వెనకాల నుండి ఢీకొంది. మంగళవారం జరిగిన ఈ ఘటనలో స్పాట్ లోనే ముగ్గురు మృతి చెందారు.మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులంతా సిద్దిపేటలోని ఇందూరు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులుగా గుర్తించారు. పాలిటెక్నిక్ ఎగ్జామ్ రాయడానికి క్వాలిస్ వాహనంలో పదకొండు మంది కరీంనగర్ కు వెళ్లారు. ఎగ్జామ్ రాసి తిరిగి వస్తుండగా అనంతసాగర్ వద్ద ఆగి ఉన్న లారీని క్వాలీస్ ఢీ కొట్టింది.

# డ్రగ్స్ దందాలో కిలేడీ

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**



డ్రగ్స్ దందాలో ఇప్పటిదాకా నైజీరియన్లు లేదా మగవారో పట్టుబడడం చూశాం. కానీ, తాజాగా ఓ యువతి మాదకద్రవ్యాల వ్యాపారం చేస్తూ అడ్డంగా దొరికిపోయింది. హైదరాబాద్ నగరంలోని మోకిలలో పోలీసులకు భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. దాదాపు 52 గ్రాముల కోకైన్, 45 ఎల్ఎస్‌డీ పిల్స్, 8 గ్రాముల హెరాయిన్‌ను సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు సీజ్ చేశారు. మోకిల వద్ద డ్రగ్స్ అమ్ముతుండగా ఎస్ఓటీ టీమ్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా ఆమెను పట్టుకున్నారు. ఓ అమ్మాయితో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. ఎన్డీపీఎస్ యాక్ట్ కింద పోలీసులు వారి మీద కేసు పెట్టారు. వారి నుంచి 48 గ్రాముల ఎండీఎంఏ, మరొక 8 గ్రాముల క్రషింగ్ ఎండీఎంఏ, 51 గ్రాముల కొకైన్ సీజ్ చేసినట్లు వెల్లడించారు. మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ చెలామణికి సంబంధించి సమాచారం రావడంతో డ్రగ్స్ పట్టుకున్నామని అన్నారు. డ్రగ్స్ కేసులో అనురాధ అనే యువతి కీలకంగా ఉందని, ఈమెకు గతంలోనే వివాహం జరిగిందని తెలిపారు. అయితే, భర్త నుంచి విడాకులు తీసుకుని విడిగా ఉంటోందని అన్నారు. ఆమె తరచూ గోవాకు వెళ్తూ ఉండడం.. గోవాలో నైజీరియాకు చెందిన జేమ్స్‌తో పరిచయం ఏర్పరచుకుందని అన్నారు. గోవాలో జేమ్స్ వద్ద డ్రగ్స్ కొనుక్కొని రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్‌కు తీసుకువచ్చిందని అన్నారు. గోవాలో జేమ్స్ వద్ద గ్రామ్ పది వేలు చొప్పున డ్రగ్స్ కొనుగోలు చేసిందని, నగరానికి తీసుకువచ్చి డిమాండ్‌ను బట్టి గ్రాము రూ.20 వేలకు పైగా అమ్మిందని తెలిపారు. డ్రగ్స్ అమ్మకంలో వరలక్ష్మి టిఫిన్స్ అధినేత ప్రభాకర్ రెడ్డి ఈమెకు సహకరించినట్లుగా పోలీసులు చెప్పారు. ప్రభాకర్ రెడ్డి డ్రగ్ కన్స్యూమర్‌గా ఉంటూ పెడ్లర్‌గా మారాడని చెప్పారు. అంతేకాక, ఏపీలోని గుంటూరుకు చెందిన శివ అనే వ్యక్తి కూడా అనూరాధకు డ్రగ్ అమ్మకంలో సహకరించారని వెల్లడించారు. శివ కూడా కన్స్యూమర్‌గా ఉంటూ పెడ్లర్‌గా మారి అనురాధకు సహకరించినట్లు వెల్లడించారు. ముగ్గురిని కస్టడీలోకి తీసుకున్నామని, వారి మూడు వాహనాలు సీజ్ చేసినట్లుగా చెప్పారు. వారి ఫోన్లు కూడా సీజ్ చేశామని వెల్లడించారు. అందులో వారి కస్టమర్లకు సంబంధించి వివరాలను కూడా ఆరా తీస్తున్నామని చెప్పారు. వీరిని రిమాండ్ చేసి మళ్లీ కస్టడీలోకి తీసుకుంటామని, వారి నెట్ వర్క్‌పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తామని వివరించారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.14 లక్షల వరకు ఉంటుందని డీసీపీ జగదీశ్వర్ రెడ్డి వివరించారు.

### 34 వైద్య కళాశాలల్లోని సీట్లలో

# 85 శాతం కన్వీనర్ కోటా

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవతరణ తర్వాత ఏర్పాటైన 34 వైద్య కళాశాలల్లోని సీట్లలో 85 శాతం కన్వీనర్ కోటా సీట్లు రాష్ట్ర విద్యార్థులకే వర్తింస్తాయని హైకోర్టు స్పష్టం సోమవారం రోజున చేసింది. అఖిల భారత కోటా 15 శాతంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు అవకాశం ఉంటుందని పేర్కొంది. రాష్ట్ర విభజన అనంతంర ఏర్పాటైన కళాశాలల్లో సీట్లన్ని తెలంగాణ విద్యార్థులకే కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జులై 3వ తేదీన తీసుకొచ్చిన జీవో 72ను సమర్థించింది. మరోవైపు ఈ జీవో 72ను సవాల్ చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థులు 60కి పైగా పిటీషన్లు దాఖలు చేశారు. అయితే పిటీషన్లను కొట్టివేస్తూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాధే, జస్టిస్ ఎన్.వి శ్రవణ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. అలాగే వైద్య ప్రవేశాలకు సంబంధించిన 2017 నిబంధనలను సవరించే అధికారం.. తెలంగాణ ప్రభుత్వానికి ఉంటుందని ధర్మాసనం తెలిపింది.అయితే ఈ నిబంధనలు కేవలం పార్లమెంట్ మాత్రమే సవరించాలని.. శాసనసభకు అధికారం ఉండదని చెప్పడం కేవలం అపోహ మాత్రమేనని తెలిపింది. ఇక సవరించిన నిబంధనల ప్రకారం చూసుకుంటే 85 శాతం కాంపిటెంట్ అథారిటీ సీట్లను స్థానికులకు వర్తింపజేయడం రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని 5,6 పేరాల ప్రకారం విరుద్ధమేమి కాదని పేర్కొంది. అలాగే రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 95 ప్రకారం? ఆంధ్ర, తెలంగాణల్లో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్, మెడికల్ విద్యా కోర్సుల్లో పదేళ్లపాటు ఇరు రాష్ట్రాలకు అవకాశం కల్పించాలని ఉంది. అయితే ఇది.. 2014 జూన్ 2 నాటికి ఉన్న అడ్మిషన్ కోటా ప్రకారమేనని తెలిపింది.

కానీ 2014 జూన్ 2 తర్వాత ఏర్పాటు అయిన విద్యా సంస్థలకు ఈ సెక్షన్ వర్తించదని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశాల నిబంధనలను సవరించినటువంటి నేప థ్యంలో సెక్షన్ 95 కింద ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఎలాంటి చట్టపరమైన హక్కును పొందలేరని చెప్పింది. చట్టాలకు విరుద్ధంగా చట్టబద్ధమైన హక్కులను పొందాలనుకోరాదని చెప్పింది. ఇక మార్చి 6న నీట్ నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత జూన్ 3న నిబంధనలకు సవరణ తీసుకువస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం అనేది ఆట మొదలయ్యాక నిబంధనలు మార్చడం ఏంటి అన్న వాదనపై కూడా ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్లు దీన్ని తప్పుగా అర్థం చేసుకున్నట్లు చెప్పింది. ఇక మెడికల్ అడ్మిషన్ల నిమిత్తం కాళోజీ వర్సిటీ జూన్ 6న నోటిఫికేషన్ విడుదల చేసిందని.. అంటే అడ్మిషన్ల ప్రక్రియ మొదలు కాకమునుపే నిబంధనల సవరణ జరిగిందని స్పష్టం చేసింది. 100 శాతం రిజర్వేషన్ చెల్లదంటూ గతంలో ఇచ్చిన సుప్రీం కోర్టు తీర్పు వాస్తవానికి ఉద్యోగాలకు సంబంధించినదని.. విద్యాసంస్థల్లో అడ్మిషన్లకు వర్తించవని పేర్కొంది. అలాగే మెడికల్ అడ్మిషన్లలో కూడా 100 శాతం రిజర్వేషన్లు లేవని.. 15 శాతంలో ఆలిండియా కోటాలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు కూడా పోటీ పడొచ్చని స్పష్టం చేసింది.

# 3 నుంచి ఎన్నికల కమిటీ పర్యటన

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

తెలంగాణలో మరికొన్ని నెలల్లో శాసన సభ ఎన్నికలు రాబోతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ఎన్నికల నిర్వహణకు వేగంగా సన్నాహాలు సాగుతున్నాయి. ఎన్నికల ప్రణాళికకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం.. ఇప్పటికే రాష్ట్ర అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఈక్రమంలోనే ఏర్పాట్లను సమీక్షించేందుకు వచ్చే నెల మూడో తేదీ నుంచి 5వ తేదీ వరకు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉంది. త్వరలోనే పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండడంతో.. కమిషనర్ రాజీవ్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు ఆయా రాష్ట్రాల్లో ఏర్పాట్లను సమీక్షించనున్నారు. ఇందులో భాగంగానే సీఈసీ.. తెలంగాణలో తాత్కాలిక పర్యటన తేదీలను రాష్ట్ర అధికారులకు పంపింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో.. రాష్ట్ర అధికారులు ఓటర్ల జాబితా నుంచి పోలింగ్ కేంద్రాలు, పోలీసు బందోబస్తు, బోగస్ ఓటర్ల ఏరివేత, ఎన్నికల నిర్వహమ ఏర్పాట్లు తదితర సమాచారాన్ని రూపొందిస్తున్నారు.రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కూడా అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ.. దిశానిర్దేశం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు ఎన్నికల ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. అలాగే 2012కు ముందు ఏపీ సిరీస్ తో 13 నుంచి 14 అంకెలతో ఉన్న ఓటరు గుర్తింపు కార్డులను అధికారులు గుర్తించారు. దేశవ్యాప్తంగా ఓటరు కార్డు సంఖ్య 10 అంకెలకు తగ్గించింది. రాష్ట్రంలోని 47 లక్షల 22 వేల 763 మంది ఓటర్ల కార్డు నంబర్లు మారాయి. వారికి నూతన ఫొటో ఓటరు కార్డులు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుని కొత్త కార్డులను పొందవచ్చని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో కొంతమంది కొత్త ఓటరు కార్డులు పొందారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణపై ఈసీ పర్యటన ముగిసిన తర్వాత ఢిల్లీలో ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తుంది. నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. హైదరాబాదు నుంచి సోమవారం సంయుక్త ఎన్నికల అధికారులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు అందిన దరఖాస్తుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్య క్రమం భాగంగా నూతన ఓటరు నమోదు, జాబితాలో సవరణల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# మేఘా కంపెనీకి రాజీనామా చేసిన పీవీ రమేష్



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** మాజీ ఐఎస్ అధికారి పీవీ రమేష్ ... స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్‌లో స్కామ్ జరిగిందని పెట్టిన కేసులు.. తాను అప్రూవర్ అంటూ జరుగుతున్న ప్రచారంపై మీడియాతో మాట్లాడనున్నారు. సోమవారం ఆయన ప్రెస్ మీట్ పెట్టాలని అనుకున్నారు. కానీ ఆయన ఇప్పటికే సలహాదారుగా ఉన్న మేఘా ఇంజినీరింగ్ కంపెనీ నుంచి అభ్యంతరం వ్యక్తం కావడంతో ఆయన తన ఉద్యోగానికి నిన్ననే రాజీనామా చేశారు. ఇవాళ ప్రెస్ మీట్ పెడతానని ఆయన సోమవారం చెప్పారు. ఉద్యోగానికి రాజీనామా చేసినందున ఎప్పుడైనా ప్రెస్ మీట్ పెట్టే అవకాశాల ఉన్నాయి.ప్రైవేటు సంస్థకు చేసిన రాజీనామా కావడంతో పీవీ రమేష్ అధికారికంగా ప్రకటించలేదు. కానీ ఓ సీనియర్ జర్నలిస్టు చేసిన ట్వీట్‌ను షేర్ చేసి తన అభిప్రాయం చెప్పారు. ఆ ట్వీట్‌లో ఆయనను మేఘా సంస్థ రాజీనామా చేయమని కోరిందని ఉంది. అయితే అలా కోరలేదని తానే రాజీనామా చేశానన్న అర్థంలో ట్వీట్ చేశారు. ముందుగా పీవీ రమేష్ ఓ ట్వీట్ చేశారు. తన సర్వీసులో తాను ఎప్పుడూ ప్రజాప్రయోజనాల కోసమే పని చేశానన్నారు. పీవీ రమేష్ రిటైరైన తర్వాత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సలహాదారుగా ఉన్నారు. కరోనా సమయంలో కీలకంగా పని చేశారు. అయితే తర్వాత ఆయన పదవీ కాలాన్ని పొడిగించలేదు. కారణం ఏదైనా ఆయన బయటకు వచ్చేసిన తర్వాత మేఘా సంస్థలో చేరారు. మేఘా ఇంజనీరింగ్ కంపెనీ రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ ప్రాజెక్టులు చేపడుతోంది. ఆ సంస్థ కే రివర్స్ టెండర్లలో పోలవరం ప్రాజెక్టు సహా అనే ప్రాజెక్టులు దక్కాయి. ఏపీ ప్రభుత్వ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చెబుతూ ఉంటారు. ఈ క్రమంలో ఆ సంస్థలో పని చేస్తూ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో తన వాదన వినిపించడం కరెక్ట్ కాదన్న ఉద్దేశంతో ఆయన రాజీనామా చేసినట్లుగా తెలుస్తోంది.

## గౌహతి వీధుల్లో కవిత ఫుడ్



**గౌహతి- ప్రభాత సూర్యుడు :** అస్సాం రాష్ట్ర రాజధాని గౌహతి వీధుల్లో ఎమ్మెల్సీ కవిత స్ట్రీట్ ఫుడ్ రుచి చూసారు. సోమవారం సాయంత్రం రోడ్డు పక్కన ఉన్న ఓ చిన్న మొబైల్ ఫుడ్ కోర్డు వద్ద ఆగిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మోమెస్ తిన్నారు. దీనికి సంబంధించిన వీడియోను తన అభిమానులతో షేర్ చేసుకున్న ఎమ్మెల్సీ కవిత.. స్ట్రీట్ ఫుడ్ వద్దని ఎవరంటారు, ప్రత్యేకించి మోమొస్ లాంటి రుచికరమైన పదార్థాలు ఉన్నప్పుడు అంటూ తన పోస్ట్‌కి క్యాప్షన్ రాసుకొచ్చారు. వైరల్ అవుతున్న ఈ వీడియోను అటు అభిమానులు, ఇటు నెటిజన్లు 'సింప్లిసిటీ' అంటూ కవితను ప్రశంసిస్తున్నారు.

## భారీ కొండ చిలువ కలకలం

**రంగారెడ్డి- ప్రభాత సూర్యుడు :** రంగారెడ్డి రాజేంద్రనగర్ హసన్ నగర్ లో భారీ కొండచిలువ కలకలం రేపింది. సోమవారం రాత్రి లారీ పార్కింగ్ వద్ద శబ్దం రావడంతో ఉలిక్కిపడిన లారీ డ్రైవర్లు చుట్టుపక్కల వెతికారు. భారీ కొండచిలువ కనపించడంతో వారంతా ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైయారు. కొండచిలువ పోడవు 20 ఫీట్ల దాకా వుంది. స్థానికులుపోలీసులకు, ఆటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. తరువాత కొండచిలువను పట్టుకోని అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. మొత్తానికి భారీ కొండచిలువను చూసి పోలీసులు, స్థానికులు కంగు తిన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215